క్లుప్తంగా

కియా ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ



చోళేమర్రిలో పండ్ల మొక్కలు పంపిణీ చేస్తున్న కియా ప్రతినిధులు

రొద్దం: మండల పరిధిలోని చోళేమర్రిలో కియా ఇండియా ఆధ్వర్యంలో బుధవారం 600 మంది రైతులకు 40 వేల పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీషర్ కబ్డాంగ్ లీ మాట్లాడుతూ సమాజాభివృద్ధికి కియా తరఫున తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. పునరుత్పాదక శక్తి ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగు నింపేందుకు యత్నిస్తున్నామన్నారు. రైతుల జీవనోపాధిని బలోపేతం చేయడం ద్వారా గ్రామాలు కూడా అభివృద్ధి సాధిస్తాయని పేర్కొన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, పర్యావరణ స్థిరత్వం, గ్రామీణావృద్ధిపై కియా ఇండియా దృష్టిసారించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కియా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

6న రంగస్థల నాటక సమాజ స్థాపన

పెనుకొండ: పట్టణంలోని ఘనగిరి లలిత కళా పరిషత్ సభ్యులు, మాజీ మంత్రి, మాజీ ఎంపీ రామచంద్రారెడ్డి జయంతి సందర్భంగా పెనుకొండ అఫిషియల్ క్లబ్‌లో ఈ నెల 6న శనివారం రంగస్థల నాటక సమాజ స్థాపన ఏర్పాటు చేయనున్నట్లు రంగ స్థల కళాకారుడు కోగిర జయచంద్ర తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే కార్యక్రమంలో కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. యువ కళాకారులకు శిక్షణ ఇస్తామన్నారు.

శుభకార్యం



వధూవరులతో మాజీ మంత్రి ఉషశ్రీచరణ్

పరిగి: మండలంలోని జంగాలపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు శివన్న కుమారుడు విజయ్‌కుమార్ వివాహం వాణితో బుధవారం ఘనంగా జరిగింది. స్థానిక బీర లింగేశ్వర ఆలయ ప్రాంగణంలోని కల్యాణ మండపంలో జరిగిన వేడుకకు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ హాజరయ్యారు. నూతన వధూవరులను కలిసి ఆశీర్వదించారు. ఆమె వెంట మండల కన్వీనర్ బీకే నరసింహమూర్తి, తదితరులున్నారు.

రూ.50 వేలు పలికిన లడ్డూ




వేలం పాటలో దక్కించుకున్న లడ్డూ ప్రసాదాన్ని అందిస్తున్న కౌన్సిలర్ రామచంద్ర

హిందూపురం: వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా చౌడేశ్వరి కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ లడ్డూను వేలం వేశారు. మేస్త్రి సురేష్‌రెడ్డి రూ.50 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ రామచంద్ర, కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

పరామర్శ

పెనుకొండ రూరల్: వైఎస్సార్‌సీపీ కార్యకర్త జయరాంనాయక్ భార్య మంజులాబాయి (32) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ బుధవారం శెట్టిపల్లికి చేరుకొని మంజులాబాయి మృతదేహం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె వెంట మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, పరిగి కన్వీనర్ నరసింహమూర్తి, సోమందేపల్లి జెడ్పీటీసీ అశోక్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, అశ్వర్థరెడ్డి పాల్గొన్నారు.

చలో విజయవాడకు తరలిరండి



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

మడకశిరరూరల్: విద్యారంగంలో నెలకొన్న ప్రధాన సమస్యల సాధనకు ఈ నెల 6న చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ విజ్ఞప్తి చేశారు. బుధవారం వైబీ హళ్లిలో చలో విజయవాడ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం అధికారంలోకి 15 నెలలు కావస్తున్నా విద్యార్థుల సమస్యలు, ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

పురంలో నేడు గణేశ్ నిమజ్జనం

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 138 విగ్రహాలను గుడ్డం కోనేరులో నిమజ్జనం చేయనున్న నిర్వాహకులు
- 1,482 మందికిపైగా పోలీసులతో బందోబస్తు



ఊరేగింపు సాగే రూట్ మ్యాప్



వినాయక విగ్రహాలు నిమజ్జనం చేయనున్న గుడ్డం కోనేరు



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అధికారులు

హిందూపురం/హిందూపురం టౌన్: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా హిందూపురం పట్టణంలో గణేశ్ నిమజ్జనాన్ని నేడు (గురువారం) నిర్వహించనున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఆఖరి ఘట్టాన్ని ప్రశాంతంగా పూర్తి చేసేందుకు పెద్ద సంఖ్యలో పోలీసు బందోబస్తును కూడా ఏర్పాటు చేశారు.

చిన్నవి.. పెద్దవి వేర్వేరుగా..

పురంలో కొలువుదీరిన గణపయ్యలను నేడు నిమజ్జనం చేయనున్నారు. గుడ్డం కోనేరులో ఇప్పటికే అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. భారీ గణపతులను వాహనాలపై నుంచి కిందకు దించడానికి ఏర్పాటైన స్టేజ్ వద్ద క్రైన్ సిద్ధంగా ఉంచారు. గణపతి విగ్రహాలను క్రేన్ ద్వారా నేరుగా కోనేరులో నిమజ్జనం చేయడానికి అనుకులంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే కోనేరులో పూర్తిస్థాయిలో నీరు నింపుతున్నారు. అలాగే చుట్టూ బారికేడ్లు కట్టారు. ఎంజీఎం స్కూల్ వైపు నుంచి కోనేరు పక్కకు రావడానికి దారి పక్కన కూడా బారికేడ్లు నిర్మించారు. నిమజ్జనానికి వస్తున్న వినాయకుల విగ్రహాల్లో చిన్నవాటిని పక్కనే చిన్నకోనేరు నిమజ్జనానికి సిద్ధం చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. భారీ విగ్రహాలను మాత్రం పెద్ద కోనేరులో క్రేన్‌ద్వారా నీటిలో నిమజ్జనం చేస్తామంటున్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

పట్టణంలో వినాయక నిమజ్జనం నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం 11 గంటల నుంచి భారీ వినాయక విగ్రహాల ఊరేగింపు తరలివెళ్లే చోట్ల ఏరియాల వారీగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు. తర్వాత మెయిన్‌రోడ్డులో కూడా కొంత ఇబ్బంది ఉండవచ్చని, అయితే విగ్రహాలు తరలిన వెంటనే ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని ట్రాన్స్‌కో డీఈఈ చెబుతున్నారు.

ట్రాన్స్‌కో విభాగం పర్యవేక్షణ	
డిప్యూటీ డీఈఈలు	05
ఏఈఈలు	12 మంది
జేఈఈ-8 మంది, లైన్‌ఇన్స్‌పెక్టర్లు	16 మంది
లైన్‌మెన్లు, ఇతర సిబ్బంది	115 మంది
మొబైల్ టీం	నాలుగు

అన్ని చర్యలు చేపడుతున్నాం



హిందూపురంలో గణేశ్ నిమజ్జనోత్సవానికి అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు సిద్ధం చేశాము. బందోబస్తుతో పాటు ఇతర సదుపాయలు, వసతులపై సంబంధింత శాఖాధికారుల సమన్వయంతో శాంతియుతంగా సాగేందుకు చర్యలు తీసుకుంటున్నాము. వినాయక నిమజ్జనంలో పోలీసుల సూచనలను ప్రజలు, మంటపాల నిర్వాహకులు తప్పక పాటించాలి. ఎలాంటి గొడవలు, అల్లర్లు సృష్టించినా కేసులు నమోదు చేస్తాం.

– మహేష్, డీఎస్పీ, హిందూపురం

పోలీసు బందోబస్తు ఇలా..	
ఏఎస్పీలు	02
డీఎస్పీలు	20 మంది
సీఐలు	40 మంది
ఎస్ఐలు	80 మంది
పోలీసు సిబ్బంది	1300 మంది

మున్సిపాల్టీ పర్యవేక్షణ ఇలా..	
ఇంజనీరింగ్ అధికారులు	డీఈ 03, ఏఈలు 03, సిబ్బంది 150 మంది
శానిటేషన్ సిబ్బంది	200 మంది
ఎలక్ట్రికల్ సిబ్బంది	20 మంది
శానిటేషన్ ఇన్స్‌పెక్టర్	01
శానిటేషన్ కార్యదర్శులు	22
నలుగురు గజ ఈతగాళ్లు	నలుగురు

అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ చేయాల్సిన నంబర్
08556 220722

అత్యవసర కంట్రోల్ రూం (డీఎస్పీ ఆఫీసు)
9885737859
9866679984

ట్రాన్స్‌కో కంట్రోల్ రూం (పవర్ ఆఫీసు)
9440817270
9959655179

ఉత్సవం కారాదు.. విషాదం

- పరిగి మండలంలోని పెద్దిరెడ్డిపల్లి మారుతీనగర్‌లో జరిగిన వినాయక నిమజ్జనంలో వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తుండగా ట్రాక్టర్ ప్రమాదానికి గురైంది. ట్రాక్టర్ నడుపుతున్న వ్యక్తి కారణంగా ట్రాక్టర్ ముందు నృత్యం చేస్తున్న వారిపైకి ట్రాక్టర్ దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, 9 మంది వరకు గాయాలపాలయ్యారు.
- పుట్టపర్తి మండల పరిధిలోని గువ్వలగుట్లపల్లిలో వినాయక నిమజ్జనంలో ట్రాక్టర్‌కు అడ్డుగా ఉన్న విద్యుత్ తీగలు తొలగించడానికి ప్రయత్నించిన నరసింహమూర్తి అనే వ్యక్తి విద్యుత్ షాక్‌కు గురై ట్రాక్టర్ పై నుంచి కింద పడి మృతి చెందాడు.
- వినాయక చవితి ఉత్సవం అంటే చిన్నా పెద్దా అందరూ ఎంతో సంతోషంగా వేడుకల్లో పాల్గొంటారు. నృత్యాలు చేస్తూ వినాయకుడిని గంగమ్మ ఒడికి చేరుస్తారు. సంతోషంగా సాగాల్సిన వినాయక నిమజ్జనాలు పలు చోట్ల విషాదాన్ని మిగులుస్తున్నాయి. పోలీసులు, అధికారులు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులకు పదే పదే జాగ్రత్తలు సూచిస్తున్నా కొందరి నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు.

నిబంధనలు పాటించాలి

హిందూపురం పట్టణంలో ఈ ఏడాది 138 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా హిందూపురంలో వినాయక నిమజ్జనం జరుగుతుంది. లక్షలాది మంది ఈ ఉత్సవంలో పాల్గొంటారు. నిమజ్జన ఉత్సవంలో జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా నిమజ్జనం చేసే కోనేరు వద్దకు పిల్లలను తీసుకురాకూడదని, అలాగే ఈత రాని వారు, ముసలి వారు నీటిలోకి దిగకూడదని హెచ్చరిస్తున్నారు. అలాగే వినాయక శోభాయాత్రలో విద్యుత్ తీగలను పైకి ఎత్తడానికి కట్టెను ఉపయోగించాలని, అలాగే వీలైనంత వరకూ చేతికి కరెంట్ షాక్ తగలకుండా గ్లౌజ్ ధరించాలని సూచిస్తున్నారు. శోభాయాత్రలో వినాయక విగ్రహం తరలించే ట్రాక్టర్ డ్రైవర్ నిష్ణాతుడై ఉండాలని, మద్యం సేవించి ట్రాక్టర్ నడపరాదంటున్నారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైనది



మాట్లాడుతున్న సీడబ్ల్యూసీ మెంబర్ రఘువీరారెడ్డి

రొళ్ల: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైనది మాజీ ఏపీసీసీ చీఫ్, సీడబ్ల్యూసీ మెంబర్ ఎన్.రఘువీరారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం మండల పరిధిలోని బీజీ హళ్లి ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎంగా పని చేస్తున్న వసంతప్ప పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రఘువీరారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు ఎంతో మంది విద్యార్థులను మేధాశక్తిగా తీర్చిదిద్ది సమాజానికి అంకితం చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ గురువును గౌరవిస్తూ సమాజ శ్రేయస్సు కోసం శ్రమిద్దామని పిలుపునిచ్చారు. అనంతరం ఇన్‌చార్జ్ హెచ్‌ఎం వసంతప్ప దంపతులను శాలువ కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హిందూపురం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ కేటీ శ్రీధర్, సర్పంచ్ సదాశివప్ప, కాంగ్రెస్ మండల కన్వీనర్ గొడప్ప, రొళ్ల, పెనుకొండ ఎంఈఓలు శ్రీధర్, సుధాకర్, ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యంజారప్ప, రొళ్ల జెడ్పీహెచ్ఎస్ హెచ్‌ఎం రవిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



గౌరవ వందనం స్వీకరిస్తున్న పావగడ ఎమ్మెల్యే వెంకటేష్

మడకశిరరూరల్: విద్యతో పాటు ప్రతి విద్యార్థి క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకుని క్రీడల్లో రాణించాలని కర్ణాటక రాష్ట్రం పావగడ ఎమ్మెల్యే వెంకటేష్ పేర్కొన్నారు. ఆయన బుధవారం నీలకంఠాపురం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ శ్రీరామిరెడ్డి 120 జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పావగడ ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిణతో విద్యను అభ్యసిస్తూ క్రీడల్లో రాణించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే సుధాకర్, ఎంఈఓ భాస్కర్, సేవా మందిరం విద్యాసంస్థల అధినేత కేటీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

7న ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానం



పోస్టర్లు విడుదల చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

పెనుకొండ: ఆత్మీయ ట్రస్ట్, యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 7న ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందజేయనున్నట్లు ఆత్మీయ ట్రస్ట్, యూటీఎఫ్ ఆధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని మౌర్య రెసిడెన్సీ వద్ద పోస్టర్లను విడుదల చేశారు. జిల్లాలో ప్రభుత్వ విద్యారంగం పటిష్టతకు కృషి చేస్తున్న 66 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు ధర్మవరం పట్టణంలోని ఎన్జీవో హోంలో జరిగే కార్యక్రమంలో పురస్కారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు నారాయణస్వామి, రవీంద్రనాథ్, నబి, ఉపేంద్రమూర్తి, గంగాధర్, నరసింహులు, రాజ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్ల క్రమబద్ధీకరణకు అవకాశం

మడకశిర: అక్రమ లేఔట్లు వేసిన వారు, అక్రమ లేఔట్లలో ప్లాట్లను కొనుగోలు చేసిన వారు క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్ తెలిపారు. బుధవారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నరసింహరాజుతో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారులతో సమావేశమై అక్రమ లేఔట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ ద్వారా క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు, టౌన్ ప్లానింగ్ అధికారి సునీల్‌రాజు, సెక్రటరీ జయప్రకాశ్, లేఔట్ల యజమానులు, ప్లాట్లు కొనుగోలుదారులు పాల్గొన్నారు.

బీమా పథకాలు సద్వినియోగం చేసుకోండి



చెక్కు పంపిణీ చేస్తున్న రాజేష్‌కుమార్ మహాన్

హిందూపురం: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న బీమా పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఆర్‌బీఐ జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్ మహాన్, యూనియన్ బ్యాంకు జీఎం పార్థసారథిరెడ్డి అన్నారు. హిందూపురం మండలం చౌళూరు గ్రామ పంచాయతీలో బుధవారం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో జన సురక్ష ప్రోగ్రాంలో భాగంగా పీఎంజేజేబీవై కింద రూ.2 లక్షల చెక్కును వారు బాధిత కుటుంబానికి అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, పీఎం జీవన జ్యోతి బీమా యోజన, పీఎం అటల్ పెన్షన్ యోజన, పీఎం సుకన్య సమృద్ధి యోజన, పీఎం జన్‌ధన్ యోజన అకౌంట్స్ వంటి ఎన్నో ప్రయోజనకరమైన పథకాలు ఉన్నాయన్నారు. అయితే సైబర్ నేరాగాళ్ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం రమణకుమార్, స్టేట్ కోఆర్డినేటర్ విజయ్‌కుమార్, జిల్లా కోఆర్డినేటర్ శివశంకర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఉచిత శిక్షణ తరగతుల ప్రారంభం

పెనుకొండ రూరల్: సమత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్, కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని మండంలోని శెట్టిపల్లి గ్రామంలో ప్రారంభించారు. ఆ సంస్థ అధ్యక్షుడు ఆదినారాయణ మాట్లాడుతూ గ్రామంలోని నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అక్రమ కుళాయిలను క్రమబద్ధీకరించుకోండి

మడకశిర: మడకశిర మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా వేసుకున్న కుళాయి కలెక్షన్లను ప్రజలు క్రమబద్దీరించుకోవాలని మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్ సూచించారు. ఆయన బుధవారం మున్సిపల్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బందిలో కలిసి శివాపురం కాలనీలో పర్యటించారు.

నూతన కమిటీ ఎన్నిక

పెనుకొండ రూరల్: మండలంలోని అడదాకులపల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నూతన గ్రామ కమిటీని నాయకులు ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా జే.అంజినరెడ్డి, ఉపాధ్యక్షుడిగా బి.ఆంజనేయులు, రైతు విభాగం అధ్యక్షుడిగా కే.రాఘవరెడ్డి, మహిళా అధ్యక్షురాలిగా కే.జయమ్మ, బూత్ కమిటీ అధ్యక్షుడిగా రవినాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వై రాజా, బీసీ సెల్ అధ్యక్షుడిగా సీ.రామాంజినేయులు, సోషల్ మీడియా అధ్యక్షుడిగా చంద్రశేఖర్‌నాయక్, యూత్ అధ్యక్షుడిగా ఎం.విజిని ఎన్నుకున్నట్లు తెలిపారు.

ప్రాథమిక పాఠశాల తనిఖీ

రొద్దం: మండల పరిధిలోని గోనిమేకులపల్లిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం బీసీ సంక్షేమ, జౌళీశాఖ మంత్రి సవిత తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనంపై ఆరాతీశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం రుచిపై విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రాకారం ప్రతి రోజూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

హిందూపురం టౌన్: పట్టణంలోని చిన్నమార్కెట్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఏఐఎస్ఎఫ్ నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణ కన్వీనర్ పవిత్ర మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అందించడం లేదన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మడకశిరలో 6న గణేశ్ నిమజ్జనం

మడకశిర: పట్టణంలో ఈనెల 6న గణేష్ నిమజ్జనోత్సవం జరుగనుంది. ఈ నేపథ్యంలో నిమజ్జనంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్, చైర్మన్ నరసింహరాజు, ఏఈ మురళీ తదితర అధికారులు మడకశిర చెరువును పరిశీలించారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

పావగడ: పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. పలు వార్డుల నుంచి పెద్ద ఎత్తున ఊరేగింపుగా వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.

యూరియా కొరత లేకుండా చూడండి

రొద్దం: మండల పరిధిలోని కలిపి సొసైటీకి సంధించిన తురకలాపట్నం పీసీఎస్ కార్యాలయానికి యూరియా కేటాయించాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు. యూరియా కొరత కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చూడాలని కోరారు. వారం రోజులుగా యూరియా లేక అవస్థలు పడుతున్నామని, ఎక్కడా ఒక బస్తా కూడా లభించడం లేదన్నారు.

బాలికల కళాశాల తనిఖీ

గుడిబండ: మండల కేంద్రంలో ఉన్న ఎంజేపీ బాలికల కళాశాలను బుధవారం ఎంఈఓ ప్రసాద్‌రెడ్డి తనిఖీ చేశారు. తొలుత భోజనం వండుతున్న తీరును, పరిసరాలను, కళాశాల వసతులను పరిశీలించారు. ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయానికి విధులకు హాజరుకావాలన్నారు.

బహిరంగ ప్రకటన

[illegible]

షెడ్యూలు

[illegible]

సర్వే నెంబర్	విస్తీర్ణం	హెక్టార్లు	తరం
173-2ఎ	2-62	1-048	1-00
174-1	5-76	2-304	2-50
156-2	114 చ.గజములు /178 చ.గజములు		
160	1-00	10.0.5 పైకి	
156-2	90 చ.గజములు		
156-2	2.21	150 చ.గజములు	
160	10.05	1.5	
156-2	2.21 పైకి	11 చ.గజములు	9.96 మీటర్స్
160	10.05 పైకి	0.38	0.15 చ.మీటర్స్
353-1	0.5		

K.H. GOPAL, M.A., L.L.M., Advocate, Hindupur.



అలంకరణలో ఆంజనేయస్వామి

వైభవంగా జ్యోతుల ఉత్సవం



జ్యోతులు మోస్తున్న మహిళలు

అగళి: మండల పరిధిలోని ఆలూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో కలశ, ధ్వజస్తంభ ప్రతిష్ఠను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో జ్యోతులతో తరలివచ్చి స్వామివారికి సమర్పించారు. నరసింహగిరి సుక్షేత్ర ఎలెరాంపుర హనుమంతనాథ స్వామిజీ సారథ్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు.